# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం 26 జులై 2025



### విద్యుత్ వినియోగదారుల
# సమస్యలు గ్రీవెన్సెస్ రెడ్రసల్ ఫోరంతో పరిష్కారం



మిర్యాలగూడ జులై 25( నినాదం )విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించి అధికారులపై చర్యలు తీసుకున్నామని జరిమానా విధించామని కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రసల్ ఫోరం-1చైర్మన్ రామాంజనాయక్ తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ టీజీసిపిసిఎల్ డివిజన్ కార్యాలయ ఆవరణలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ఫోరంకు వినియోగదారులు నేరుగా ఫిర్యాదు సంబంధిత విద్యుత్ అధికారికి తెలియజేస్తామని, ఫిర్యాదు పరిష్కరించకుండా ఉంటే రెండో అధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని 20 రోజుల్లో చేయకుంటే నోటీసు ఇచ్చిన 7 రోజుల తర్వాత వినియోగదారుడికి జరిగిన నష్టాన్ని ఎస్ఓటి ప్రమాణాలతో జరిమానగా విధించి వినియోగదారుడికి న్యాయం చేస్తామని తెలిపారు. దీర్ఘ కాలిక పెండింగ్ సమస్యల పరిష్కారంకై ఫోరం పని చేస్తున్నదని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు నష్టపోవద్దనే ఫోరం పని చేస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. ఏమైనా ఫిర్యాదులుంటే ఆన్ లైన్ లో ఫిర్యాదు చేసుకోవాలని వినియోగదారుల తరపున ఫోరం సభ్యులు, న్యాయవాది వెంకట్ అన్నారు. ప్రజలు చైతన్యవంతులు కావాలని అందుకే ఫోరం పని చేస్తున్నదని ఆయన అన్నారు. దీర్ఘకాలిక సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసచారి అన్నారు. మున్ముందు మెరుగైన సేవలు అందింస్థామని ఆయన అన్నారు.

ఫోరంను వినియోగించుకున్న కరెంట్ వినియోగదారులు

విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై మిర్యాలగూడ విద్యుత్తు డివిజన్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కోర్టు సిజిఎం, మెంబర్ ఫైనాన్స్ సిజిఆర్ఎఫ్ - ఒన్ ఎస్.రామాంజనాయక్, వెంకట్ ఎన్కెకె ఇండిపెండెంట్ మెంబర్ కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసల్ ఫోరం-ఒన్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యుత్ కోర్టు ఉద్దేశం దీర్ఘకాలిక సమస్యలపై విద్యుత్ వినియోగదారులు వారికి విద్యుత్ సమస్యలు ఏవైతే ఉన్నాయో ఈ కోర్టు ద్వారా తెలపడం వలన పరిష్కరిస్తున్నామని అదేవిధంగా సమస్యలు ప్రతి సబ్ డివిజన్ కు ఒక సిఎస్సి కార్యాలయం ఉంటుందన్నారు. ఎటువంటి విద్యుత్తు సమస్యలు ఫిర్యాదులు చేయవచ్చని ఫోరమ్ కు మెయిల్ ద్వారా తెలియచేస్తే పరిష్కరిస్తామన్నారు. రైతులు కరెంటు వినియోగదారులు భారీ ఎత్తున వచ్చి దరఖాస్తులు చేసుకోవడం వలన పరిష్కార మార్గం చూపుతారన్నరు. రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఫోరంకు సమర్పించారు. మిర్యాలగూడ మండలంలోని పలు రైస్ మిల్లులకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని ట్రిప్ అవుతున్నాదని అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రేపాల మధుసూదన్, మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఏడిఈ లు తిరుపతయ్య కోడిరెక్క రవికుమార్, అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఏఓ తోట వెంకటేశ్వర్లు, ఏఈలు రవీందర్ రెడ్డి, బాలు, శ్రీనివాస్, అమర్ సింగ్, శరత్ కుమార్, మణిదీప్, మహేష్, నాగరాజ్, హబీబ్, పాండురంగ తోట వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, ఉపేందర్, శ్రీనివాస్, షఫీ. సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్ ఉన్నారు

## మృతుల కుటుంబాలకు రూ. 20000 ఆర్థిక సాయం



**మహేశ్వరం జులై 25 ( నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు చొప్పున నాలుగు కుటుంబాలకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ముందుగా మైసిగండి గ్రామపంచాయతికి చెందిన ఇస్లావత్ శేషు, జటావత్ చందన్ కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సం అందించారు. అనంతరం సరికొండ గ్రామ పంచాయతీకి చెందిన నీలాల యాదయ్య బోయిన గుట్ట తండా కు చెందిన హున్ని కుటుంబాలను పరామర్శించి ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచులు రామావత్ తులసి రామ్ నాయక్, నరసింహ గౌడ్, మాజీ ఎంపిటిసి సక్రి సొమ్లి నాయక్,చైర్మన్ యాదయ్య నాయకులు జంగయ్య గోపాల్ శంకరయ్య వెంకటయ్య ప్రవీణ్ కుమార్ మల్లేష్ రాజశేఖర్ జైపాల్ పత్తి రవి శ్రీను గోపి అంజి ఈశ్వర్ భాస్కర్ శంకర్ లాలు గోపాల్ సుబ్బు దర్గయ్య సాబీర్ నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### నాగారం సింహపురి కాలనీలో
## శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



**కీసర, జూలై 25, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సింహపురి కాలనీలో కార్తీక్ పంతులు ఇంట్లో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

## ఇల్లు కూలిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



**మల్హర్ జూలై 25(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన కొయ్యూరు గ్రామంలో ఎడ్ల లక్ష్మి , అను వితంతురాలు గత 30 సంవత్సరాలుగా ఇదే ఇంట్లో నివసిస్తుంది ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలిపోయినది తనను ప్రభుత్వ ఆదుకోవాలని అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నది దయచేసి అధికారులు ఆదుకోవాలని ప్రార్థిస్తుంది.

### భారీ వర్షాల నేపథ్యంలో
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### -కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్



**జమ్మికుంట, జూలై 25 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జమ్మికుంట మండల పరిధిలోని ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఒక ప్రకటనలో కోరారు. ముఖ్యంగా మానేరు పరివాహక ప్రాంతమైన విలాసాగర్ తనుగుల వావిలాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతులు తమ వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని సూచించారు. కరెంటు మోటార్లను వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే విద్యుత్ షాక్ కు గురయ్యే అవకాశాలు ఉంటాయని మోటార్లను ఆన్ చేసే సమయంలో కావచ్చు రిపేర్ చేసే సమయంలో కావచ్చు కచ్చితంగా జాగ్రత్త తీసుకోవాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రాణాలకు ప్రమాదం ఏర్పడ వచ్చునని ఆయన తెలిపారు. ఇంకా రెండు మూడు రోజులు ఈ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం చేస్తున్న సూచన మేరకు అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావద్దని తప్పనిసరి పరిస్థితుల్లో రావాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## అనంతగిరిలో నేడు రేషన్ కార్డుల పంపిణీ




**కోదాడ,జూలై 25(నినాదం):** అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం అనంతగిరి మండల వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 656 కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయనునట్లుగా తెలిపారు. . ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు రేషన్ కార్డుల పంపిణీ జరిగే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## ఉచిత కంటి పరీక్షా శిబిరం ప్రారంభం



**నేరేడుచర్ల జులై 25, నినాదం:** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైనవారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి,హాస్పటల్ మేనేజ్మెంట్ బృందం చారి,క్లబ్ సభ్యులు తక్కెళ్ళ నాగార్జున,బాల వెంకటేశ్వర్లు,గంధం సావయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ఈ నేపథ్యంలో రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఉప్పల్ ఎక్స్ రోడ్స్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని సమీక్షించారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వాహనాల కదలిక ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు.

-మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నినాదం

## త్రిబుల్ ఐటీ విద్యార్థులకు సన్మానం, ప్రోత్సాహకం



**నేరేడుచర్ల జూలై 25 (నినాదం) :** ప్రభుత్వ పాఠశాల నుంచి ఉత్తమ ప్రతిభ కనపరిచి త్రిబుల్ ఐటీ లో స్థానం సంపాదించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె విద్యార్థులు జి శృతి,ఎస్ గీతిక లను అరిబండి ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించి ఇరువురికి 5000 రూపాయల నగదును పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్,న్యాయవాది సుంకర క్రాంతి కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెంచికలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని చదువులో ఉన్నత శిఖరాలకు వెళ్లే విద్యార్థులకు ఎల్లప్పుడూ గ్రామస్తుల సహకారం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ జ్ఞాపికగా ట్రస్ట్ నుంచి సహకారం అందజేసినట్లు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిరికొండ అనిల్ కుమార్,జింకల భాస్కర్,రాఘవరెడ్డి ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారులు వ్యాపారులు నాణ్యమైన వస్తువులు విక్రయించాలి



**హుజూర్ నగర్ జూలై 25 (నినాదం):** హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని వ్యాపారులు వినియోగదారులు నాణ్యమైన వస్తువులు విక్రయించాలని హుజూర్ నగర్ డివిజన్ వినియోగదారుల సంఘం కార్యదర్శి పందిరి యల్లారెడ్డి వ్యాపారులకు సూచించారు.శుక్రవారం హుజూర్ నగర్ టీజేఏ ప్రెస్ క్లబ్ నందు ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వ్యాపార సంస్థల వారు అన్ని అనుమతులతో లైసెన్సులు తీసుకోవాలని కోరారు.ప్రతి షాపు యజమాని జీఎస్టీ లైసెన్స్ పొంది ఉండాలన్నారు.ప్రతి వినియోగదారునికి జీఎస్టీ బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.కల్తీ లేని వస్తువులను, ఆహార పదార్థాలను,నాణ్యమైన వస్తువులను మాత్రమే వినియోగదారులకు విక్రయించాలని యల్లారెడ్డి కోరారు.అధిక లాభాల కోసం ఆశపడి నకిలీ వస్తువులను విక్రయించినా నిల్వచేసిన వారిపై సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేసి చట్టప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయించి సీజ్ చేయిస్తామని యల్లారెడ్డి హెచ్చరించారు అంతే కాకుండా జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ నందు కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్



**ఖమ్మం, జులై 25(నినాదం):** నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామానికి చెందిన మీగడ గోపి యాదవ్ తండ్రిగారైన మీగడ పిచ్చయ్య అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం నాడు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిచ్చయ్య గారి భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, వారి అంత్యక్రియలలో పాల్గొన్నారు. బ్రతికి ఉన్నంతకాలం గౌరవంగా, జీవించిన పిచ్చయ్య మరణించడం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కన్నతండ్రిని కోల్పోయిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మల్లి బాబు యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బండారి ప్రభాకర్ యాదవ్ తో పాటు యాదవులు బంధుమిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సోనియా లేఖ ఆస్కార్ లాంటిదని అనడం దారుణం

**హైదరాబాద్,జూల్కై25(నినాదం):** బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ బుధవారం నిర్వహించిన విరిడియా సమావేశంలో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాసిన లేఖను తనకు ఆస్కార్ లాంటిదని రేవంత్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అందులో ఆమె కేవలం పవర్ పాయింట్ సమావేశానికి తాను హాజరు కాలేనన్న అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి చిరునవ్వులు పండిరచే ప్రయత్నంలో ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హావిరీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. సీఎం రేవంత్ అసత్యాలతో బీసీలకు 42 రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే, లేకపోతే భాస్కర్ అవార్డు అయినా ఇవ్వొచ్చు అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదని, ప్రజాసేవతోనే మేము రాజకీయాల్లోకి వచ్చాం అని అన్నారు. ఇక బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధాల ద్వారా అధికారంలోకి వచ్చారు. అటువంటి వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బీసీలను, సామాజిక గౌరవాన్ని అవమానించ దమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేపలు పట్టేవారిని మంత్రి చేశాను, బట్టలు ఉతికేవారిని ఎమ్మెల్యే చేశానన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిరచారు. కేటీ-ఆర్ వ్యక్తిత్వంపై కాంగ్రెస్ నాయకులు దూషణలు చేస్తున్నారని మల్లేశ్ మండిపడ్డారు. కేటీ-ఆర్ హీరోయిన్లకు ఫోన్ చేస్తుంటే, వీరిరు డోర్ దగ్గర కావలిచేస్తున్నారా..? అంటూ కౌంటర్ వేశారు. అలాగే పార్టీ మారిన నేతలపై కూడా మల్లేశ్ తీవ్రంగా స్పందిస్తూ.. అలాంటి పిచ్చికుక్కలను తొండలెక్కించి కొట్టాలి.. రేవంత్ కూడా భవిష్యత్తులో వారిపై వాత పెడతాడన్నారు.

## తెలంగాణలో ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు

**హైదరాబాద్, జులై 25(నినాదం):** సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విరిడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీ-ఆర్, హరీశ్‌రావు ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడటం తప్ప.. ఒక్క పనికూడా చేయడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. ప్రైవేటు-హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లకు రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారని ఆరోపించారు. మైహెూంభుజాలో ఏ హీరోయిన్ దగ్గరకు వెళ్లావో కూడా మాకు తెలుసని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నువ్వు తిరిగిన 16 మంది విషయాలు కూడా తెలుసని స్పష్టం చేశారు. ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నందుకు రేవంత్ రెడ్డిపై ఈడీ, సీబీఐ విచారణ చేయాలని కోరారు.

## చిత్తశుద్ధి ఉంటే బిసి బిల్లు ఆయోదింపచేయండి
### -బిజెపి నేతలకు విప్ ఆది శ్రీనివాస్ సవాల్

**హైదరాబాద్,జులై 25(నినాదం):** భాజపా అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆక్షేపించారు. బిసిలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లును ఆమోదించేలా ఒత్తిడి తేవాలన్నారు. బిల్లును ఆమోదించాలని కేంద్రం, భాజపా అధిష్ఠానాన్ని ఎంపీ రఘునందన్‌రావు ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావొద్దని ఆయన కోరుకుంటున్నారని మండిపడ్డారు. మా పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ. మరి వీరీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు? బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని వీరీ అధిష్ఠానాన్ని ఎందుకు డిమాండ్ చేయట్లేదు? మేం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. భవిష్యత్తులో అన్ని అవకాశాలు కల్పించి తీరుతాం. బీసీ బిడ్డ కాకపోయినా మా సీఎం రేవంత్‌రెడ్డి బీసీ బిల్లు తీసుకొచ్చారు. కాంగ్రెస్‌కు రఘునందన్‌రావు పాఠాలు అవసరం లేదు. సామాజిక న్యాయం అంటేనే కాంగ్రెస్. వీరీ వల్ల కాకపోతే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక బిల్లును ఆమోదించుకుంటాం అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక
### -భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల

**హైదరాబాద్, జులై 25(నినాదం):** వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడిరది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు- విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటికే భూములు కేటాయించలేదని ఆరోపణలు వచ్చాయి. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది. దీంతో పనుల్లో వేగం పుంజుకోనుంది. భూములను ఇచ్చేందుకు స్థానికులు వెనకాడడం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి

## పదవీవిరమణ తరవాత పదవులు స్వీకరించను
### -ప్రధాన న్యాయమూర్తి గవాయ్ స్పష్టీకరణ

**ముంబై, జులై 25(నినాదం):** పదవీవిరమణ అనంతరం తాను ఏ ప్రభుత్వ పదవినీ స్వీకరించబోనని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి పేర్కొన్నారు. శుక్రవారం మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని తన స్వస్థలమైన దారాపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన పదవీ విరమణ తర్వాత తాను ఏ ప్రభుత్వ పదవిని అంగీకరించకూడదని నిర్ణయించుకున్నాను. పదవీవిరమణ తర్వాత తనకు అధిక సమయం లభిస్తుంది. దారాపూర్, అమరావతి మరియు నాగ్‌పూర్‌లలో ఉండేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో జస్టిస్ బి.ఆర్.గవాయి పదవీ విరమణ చేయనున్నారు. గ్రామానికి చేరుకున్నజస్టిస్ బి.ఆర్.గవాయికి ప్రజలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. తన తండ్రి, కేరళ, బీహార్‌ల మాజీ గవర్నర్ ఆర్.ఎస్.గవాయి స్మారక చిహ్నం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం దారాపూర్ వెళ్ళే మార్గంలో తన తండ్రి పేరు వీరీద నిర్మిస్తోన్న భారీ గేటు-కు శంకుస్థాపన చేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతి జిల్లాలోని దర్యాపూర్ పట్టణంలో ఒక కోర్టు భవనాన్ని ప్రారంభించనున్నారు. అలాగే శనివారం అమరావతి జిల్లా సెషన్స్ కోర్టులో టి.ఆర్. గిల్డా మెమోరియల్ ఇ-లైబ్రరీని ప్రారంభించనున్నారు.

## ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**హైదరాబాద్, జులై 25(నినాదం):** తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా సీ హరికిరణ్, కరీంనగర్ ప్రత్యేక అధికారిగా సర్ఫరాజ్ అహ్మద్, నిజామాబాద్ ప్రత్యేక అధికారిగా ఆర్ హన్మంతు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారిగా డీ దివ్యను నియమించింది. మహబూబ్‌నగర్ ప్రత్యేక అధికారిగా రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారిగా శశాంక, మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఏ శరత్, ఖమ్మం ప్రత్యేకాధికారిగా కే సురేంద్రన్, హైదరాబాద్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఇలంబర్తికి బాధ్యతలు అప్పగించింది.

# నినాదం


తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జూలై 26, 2025


# చరిత్ర గల పాఠశాల... నేడు శిథిలావస్థకు...



**కోదాడ,జూలై 25 (నినాదం):** ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతాభివృద్ధిపై ముఖ్యంగా విద్యాభివృద్ధిపై సీమాంధ్ర పాలకవర్గాలు శీతకన్ను వేశారని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సైతం అవే ఇబ్బందులు పడుతుండటం విచారకరం. కేజీ నుంచి పీజీ వరకు చిరు ఉద్యోగి నుండి కలెక్టర్ వరకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించేలా అంతరాలు లేని సమాన అవకాశాలతో కూడిన విద్యను అందిస్తామని తెలంగాణ ఏర్పాటు ఆవిర్భావంలో పాలక పెద్దలు ప్రకటించిన విషయాన్ని ఇంతవరకు అమలులోకి తీసుకురాలేదు. గతంలో ఉన్న పారిశుద్ధ్య సిబ్బందిని తొలగించడం, ఖాళీగా ఉన్న పోస్టులలో విద్యా బోధన చేస్తున్న 12,000 మంది విద్యా వాలంటీర్లను తొలగించడం, భౌతిక, మౌలిక వసతులకు నిధులు సరిపోయేంతగా సకాలంలో అందించకపోవడంతో పాఠశాలలన్నీ కనీస సౌకర్యాలు లేకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో కొట్టుమిట్టాడుతున్నాయి. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 1266 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. కొన్నిచోట్ల మాత్రమే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెంది అన్ని రకాల మౌలిక వసతులు కలిగి ఉన్న పాఠశాలలో ఉన్నాయి. మిగతా మండలాలలోని గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలో మాత్రం అస్తవ్యస్తంగా కనీస సదుపాయాలు లేని పరిస్థితి.

**60 ఏండ్ల చరిత్ర గల పాఠశాల... నేడు శిథిలావస్థకు చేరుకున్న వైనం.**

సూర్యాపేట జిల్లా అనంతగిరి కేంద్రంలోని హైస్కూల్ 60 ఏళ్ల చరిత్ర గల పాఠశాల. అనేక మంది విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పడింది. ఎంతోమంది ఈ స్కూల్లో విద్యని అభ్యసించి వివిధ రంగాలలో రాణించారు రాణిస్తూనే ఉన్నారు. మండలంలోని అమీనాబాద్, పాలారం, కిష్టాపురం, మొగలైకోట, ఖానాపురం, గోల్ తండా, బొజ్జగూడెం తండా, వెంకట్రాంపురం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ ఈ హై స్కూల్లో విద్యాబోధన కొనసాగించేవారు. ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పిన ఈ హై స్కూల్ ఈరోజు శిథిలావస్థలు చేరి కూలటానికి సిద్ధంగా ఉంది. స్కూల్లో ఉన్నటువంటి గదుల్లో భయం భయంగా ప్రాణాలను అరచేత పెట్టుకొని ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నారు. అదే భయంతో విద్యార్థులకు కూడా పాఠాలు వింటున్నారు. అప్పుడప్పుడుస్లాబ్ పెచ్చులు ఊడి పడి పలువురు విద్యార్థులకు గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. అయినా బడుగు బలహీన వర్గాలకు చెందినవారు ప్రైవేట్ బడులలో డబ్బులు పెట్టి చదువుకోలేని వారు చదువు మీద ఉన్న మమకారంతో దెబ్బలు తాకుతున్న చదువును అభ్యసిస్తున్నారు.అనంతగిరి మండలం కొత్తగా ఏర్పాటు తర్వాత ఈ పాఠశాల నిర్మాణానికి గత ప్రభుత్వం అమీనాబాద్ కి వెళ్ళే రోడ్డు మార్గంలో ఈ స్థలం కేటాయించి నిర్మాణం కూడా చేసారు. కానీ పాఠశాలకు కేటాయించిన భవనాన్ని ఎమ్మార్వో ఆఫీస్ కి బదిలీ చేశారు. పాఠశాలకు కేటాయించని భవనంలో ఎమ్మార్వో ఆఫీస్ రావడంతో శిథిలావస్థలో ఉన్నటువంటి హైస్కూల్లోనే విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు.విద్యాబుద్ధులు నేర్చుకొని సమాజసేవకై తోడ్పాటు అందించే విద్యార్థుల ప్రాణాలతో విద్యాధికారులు, చెలగాటం ఆడటం అనేది సరికాదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా కొత్త భవనం నిర్మించి విద్యార్థులకు కేటాయించాలని విద్యార్థి తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు....

**గోడను ప్రవహిస్తున్న విద్యుత్.... ఆరు బయటే చదువు..**

అసలే పెచ్చులపూడి ఎప్పుడు కింద పడతాయో తెలియక విద్యార్థుల ఒకపక్క భయాందోళనకు గురవుతుంటే.. మరోపక్క గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా పాతగా ఉన్న బడి గోడ తడిచి విద్యుత్ షాక్ వస్తుందని విద్యార్థులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. స్పందించిన ఉపాధ్యాయులు ఎలక్ట్రిషన్ పిలిపించి తాత్కాలికంగా రిపేర్ చేయించారు. అదృష్టవశాత్తు పిల్లలు ఎవరు గోడను తాకకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తరగతి గదులలో కాకుండా ఆరుబయట చదువు వింటున్నారు...ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన పాఠశాల నిర్మాణం జరపాలని కోరుతున్నారు.

## అంగన్వాడిలో పిల్లల హాజరు
## శాతాన్ని పెంచాలి : బిడబ్ల్యుఓ కృష్ణవేణి



**మిర్యాలగూడ జూలై 25 ( నినాదం):** అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచాలి డి డబ్ల్యూ ఓ, కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ(యు) ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ మమత ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ ప్రాజెక్ట్ మీటింగ్,వాసవి భవన్ మిర్యాలగూడలో నిర్వహించారుఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారుల యొక్క నమోదును పెంచాలని,అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని,అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి నెల పిల్లల యొక్క కచ్చితమైన బరువులను గుర్తించి, వారిలో సమస్య, ఎం ఎ ఎం పిల్లలను గుర్తించి, వారి యొక్క తల్లులకు పౌష్టికాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు జరగకుండా ,అదేవిధంగా శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు : పోచన్ అభియాన్ కో డైరెక్టర్ సతీష్, సూపర్వైజర్ రాధిక, నాగమణి, లీలా కుమారి, పద్మ, వాణి, హేమాదేవి, మొహ్మద్ నజీమా బేగం బ్లాక్ కో ఆర్డినేటర్ –కవితఅంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## వాన కురిసే.. రైతు మది మురిసే

**కోదాడ,జూలై 25 (నినాదం):**



ఉత్తర బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో ఏర్పడిన అల్ప పీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పరుస్తుండటంతో అనంతగిరి మండలంలోని పంట పొలాల్లో భారీగా నీరు చేరడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కొద్దిరోజులుగా వాన కోసం ఎదురుచూసిన వారికి ఊరట లభించింది. దీంతో మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతులు వరి సాగుకు సమాయత్తం అయ్యారు. నార్లు పోసి నాట్లు వేయడానికి దుక్కులు దున్ని దమ్ము లు చేసేపనిలో బిజీ బిజీగా ఉన్నారు. గత కొద్ది రోజులుగా ఎండలు దంచి కొట్టినా మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రైతులకు ఊరటనిచ్చింది. వర్షాల వల్ల వ్యవసాయ

## వాస్కులర్ వారి ఉచిత
## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### సత్యసాయి సేవాసమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్



**జమ్మికుంట, జూలై 25 (నినాదం)** భారత దేశపు అతిపెద్ద వాస్కులర్ హాస్పిటల్ వారి ఉచిత రక్తనాళాలు వైద్య శిబిరం జమ్మికుంట పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సత్యసాయి సేవ సమితి విస్డం కాలేజీ ప్రక్కన కాలేజీ రోడ్ వద్ద నిర్వహించనున్నట్టు వెల్లడించారు. రూ.5 వేలు విలువచేసే టెస్టులను ఫ్రీగానే చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ ఒక ప్రకటనలో కోరారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొన్నగంటి మల్లయ్య

### జమ్మికుంట వాసవి దక్కిన అరుదైన గౌరవం

**జమ్మికుంట, జులై 25 (నినాదం):**



మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జమ్మికుంట పట్టణానికి చెందిన పొన్నగంటి మల్లయ్యను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. పట్టణంలోని మోతుకులగూడెం గ్రామానికి చెందిన మల్లయ్య ను శుక్రవారం వేముల వాడ లో జరిగిన సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించుతూ రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన పొనగంటి మల్లయ్యను పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపు సంఘాల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పని చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన మున్నూరు కాపు కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## కొండగట్టు లో ప్రారంభమైన శ్రావణ సప్తహ ఉత్సవాలు

**మల్యాల, జులై 25( నినాదం):**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో శ్రావణమాసం పురస్కరించుకొని ఉత్సవాలు ఏడు రోజులపాటు జరగనున్నాయి ఇందులో భాగంగా శుక్రవారం కొండల్ రాయి గుట్టపై స్వామివారికి పంచామృత అభిషేకం అనంతరం ప్రణవ్ ధ్వజం ఆవిష్కరించారు సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే
## ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల ,జులై 25(నినాదం):** అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మండలంలోని నూతనంగా మంజూరైన 11 84 రేషన్ కార్డులు అలాగే 5 షాది ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల లో ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని తెలంగాణ ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రేషన్ కార్డులు కానీ ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రతి వ్యక్తికి అన్ని రకాల సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ గౌడ్, తాసిల్దార్ వసంత, ఎంపీడీవో స్వాతి, ఆర్ ఐ తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి –శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, చంద్రశేఖర్ ,పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, దారం ఆదిరెడ్డి ,వెలమ లక్ష్మారెడ్డి, మేక లక్ష్మణ్, యూత్, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, కటకం వినయ్, సంత ప్రకాష్ రెడ్డి, లక్ష్మణ చారి, దిండు ప్రవీణ్, మిలిటరీ శ్రీను, నక్క అనిల్, జలంధర్, తాసిల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పారమిత టెడ్ ఎడ్ టాక్స్

**కరీంనగర్, జులై 25(నినాదం):** కలెక్టరేట్ ఆడిటోరియంలో 25 జూలై న టెడ్ ఎడ్ టాక్స్ నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలాసపతి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాద్ రావు మధ్యన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో భాగంగా ఎంవోయూ లో సంతకం చేయడం జరిగింది. ఈ యొక్క ఎంఓయు ప్రకారం పారామిత విద్యాసంస్థలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఈ అంతర్జాతీయ వేదికపై మాట్లాడడానికి సంబంధించిన శిక్షణను ఇవ్వడానికి నిర్ణయించడం జరిగింది.ఈ యొక్క ఎంఓయు ప్రకారం. ఇప్పటివరకు ఆరుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టెడ్ జాతీయ వేదికపై మాట్లాడడం జరిగింది. వారి యొక్క టెడ్ టాక్స్ అమెరికా యొక్క టెడ్ ప్రధాన కార్యాలయం చే ఆమోదింపబడి ప్రపంచ వ్యాప్తంగా ప్రచురింపబడ్డాయి.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ యొక్క అంతర్జాతీయ వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన, విలక్షణమైన టాక్స్ తో ఆకట్టుకోవడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్య పరిచింది. ఈ యొక్క ఎంవోయూ లో భాగంగా శుక్రవారం రోజున పారమిత విద్యార్థులు, ప్రభుత్వ విద్యార్థులు కలెక్టరేట్ ఆడిటోరియంలో పలు ఆసక్తికరమైన అంశాలపై అద్భుతంగా టాక్స్ ఇవ్వడం జరిగింది. ఈ అంతర్జాతీయ వేదికపై జడ్పిహెచ్ కొత్తపల్లి నుంచి 9వ తరగతి చదువుతున్న ఎన్ అక్షయ, జడ్పీహెచ్ఎస్ చల్లూరు నుంచి 10వ తరగతి చదువుతున్న విష్ణు, టీజీఎంఎస్ గంగాధర నుంచి 9వ తరగతి చదువుతున్న, శ్రీవల్లి జెడ్పిహెచ్ఎస్ ఘర్షకుర్తి నుంచి పదవ తరగతి చదువుతున్న రితిక తమ యొక్క టెడ్ టాక్స్ తో అందరిని ఆకట్టుకున్నారు.పారమిత విద్యాసంస్థలో 9వ



తరగతి చదువుతున్న రితీష, 9వ తరగతి చదువుతున్న విజ్ఞత, ఎనిమిదవ తరగతి చదువుతున్న లాస్య,పదవ తరగతి చదువుతున్న అక్షత, 9వ తరగతి చదువుతున్న నిత్య 9వ తరగతి చదువుతున్న చైత్య లు ఆసక్తికరమైన అంశాలతో అనర్గళంగా మాట్లాడుతూ సభికులందరినీ ఆశ్చర్యపరిచారు, ఆలోచింప చేశారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ పారమిత టెడ్ క్లబ్ నుండి ఇప్పటి వరకు వందకు పైగా విద్యార్థులు మాట్లాడి ప్రపంచ దేశాలలో ఒక అత్యుత్తమమైన టెడ్ క్లబ్ గా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ యొక్క అంతర్జాతీయ వేదికపై చేసే టాక్స్ దేశంలో రాష్ట్రంలో చాలామందిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు సేవ చేయడానికి అవకాశం ఇచ్చిన జిల్లా కలెక్టర్ పమేలాసపతి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పారమిత పాఠశాలల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పారమిత పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై
## భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు

### కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**జమ్మికుంట, జులై 25 (నినాదం):**



హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాక్యాలకు వెనక్కి తీసుకొని సీఎంకి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద దగ్ధం సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు రాష్ట్రంలో పరిపాలన చేసి ప్రతి ఎమ్మెల్యే,మంత్రుల ఫోన్లు ట్రాపింగ్ చేసిన నీచ నికృష్టమైన ప్రభుత్వం మీది ప్రజా ప్రభుత్వం పై ఎప్పుడు బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని రాష్ట్ర మంత్రులు ఓబీసీ సమావేశాలకు ఢిల్లీకి వెళ్లిన సందర్భాన్ని ఆసరాగా చేసుకొని మాట్లాడడం సరికాదని అన్నారు.లేనియెడల హుజురాబాద్ నియోజకవర్గంలో అడుగడుగునా నిన్ను అడ్డుకొని నియోజకవర్గంలో తిరగనీయమని హెచ్చరిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ పట్టణ మండల అధ్యక్షులు కిరణ్ తిరుపతి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు రాహుల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా శివాలయంలో మహిళల ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, జూలై 25 (నినాదం)**శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా అతి పురాతణమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మలగుడి జమ్మికుంట లోని భక్తులు మహిళలు అన్నపూర్ణ సేవా సమితి భవాని భజన మండలి మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వార్లకు ఓడి బియ్యం సమర్పించిన్నారు మహాదేవునికి పంచామృతాలతో అభిషేకం చేశారు సాయంత్రం అన్నపూర్ణ విశాలాక్ష్మి అమ్మవారు భద్రకాళి అమ్మవార్లకు ప్రీతి పాత్రమైన కదంబ పుష్పాలతో అమ్మవారికి అష్టోత్తరంతో కదంబ పుష్పాలు సమర్పించారు మహిళలు లలితా సహస్ర నామ స్తోత్రం మరియు విష్ణు సహస్రనామం మరియు శివ చాలీసా పారాయణం చేశారు తదనంతరం భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ గారు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచించారు. భారీ వర్షం కారణంగా చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ, సాయి నగర్ కాలనీలలో ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి శుక్రవారం ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి పర్యటించి, పరిశీలించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మెరకు ప్రజలు అందరు వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండలని, ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి వంటి సమస్యలు ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు గాని, తమకు గాని, తమ కార్యాలయంకు గాని సంప్రదించవల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు





### చైతన్య విద్యానికేతన్ హై స్కూల్లో విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుంనగర్ చైతన్య విద్యా నికేతన్ హై స్కూల్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ట్రస్మా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ట్రస్మా అధ్యక్షులు, జగద్గిరిగుట్ట జేఏసీ ఛైర్మన్ (తెలంగాణ ఉద్యమ నాయకులు) డాఎం శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు ఆయా పాఠశాలల యాజమాన్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలకు బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై శాలువా కప్పి పూల మొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు, ఆశీస్సులు అందజేశారు. తెలంగాణ ఉద్యమకారులు అశోక్ రెడ్డి, ఇతర బృందం హాజరు అయ్యారు. మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు జె.నాగరాజు, ప్రధాన కార్యదర్శి జి.అశోక్ కుమార్, కోశాధికారి పరుశురాం గౌడ్, కూకట్పల్లి మండల్ అధ్యక్షులు కమలాకర్ రావు, కార్యదర్శి రవిబాబు, కోశాధికారి సుబ్రహ్మణ్యం ట్రస్మా తెలంగాణ రాష్ట్ర నాయకులు వి.రామక్రృష్ణ రావు, బాలరాజు, పంచశీల శ్రీనివాస్,సుకృత్ కుమార్, రాజు మరియు ఉప్పల్ మండల్ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి,అల్తఫ్,మదర్,ధన్ సాగర్,మెడిపల్లి మండల్ అధ్యక్షులు రవిందర్ రావు, సెక్రటరీ శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ మండల్ సెక్రటరీ తిరుపతి రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ ఛాయ,షభాన,ఘట్ కేసర్ మం డల్ ప్రెసిడెంట్ అంజన్ రెడ్డి,దేవదానమ్, బాలానగర్ ప్రెసిడెంట్ సుశీల్ కుమార్, సెక్రటరీ కాశీ రెడ్డి, కోశాధికారి తబసుమ్,బాచుపల్లి మండల్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, సెక్రటరీ రాంబాబు, ఆంజనేయులు,గండిమైసమ్మ మండల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సెక్రటరీ అంబదాస్, వర ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్ ఇతర కరస్పాండెంట్ మరియు హెల్పింగ్ హార్ట్స్ సి.హెచ్.మధుబాబు,విజయ్ కుమార్, సాజిద్ అందరు కలిసి రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు డాఎంశివరాత్రి యాదగిరి ని ఘనంగా సన్మానించి మిమంటూ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


## పారిశుద్ధ్య సిబ్బందికి రక్షణ పరికరాల పంపిణీ



**కాప్రా జూలై 25 (నినాదం):** వర్షాకాల సీజన్లో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణే ముఖ్యమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా పరిధిలోని ఏఎస్ రావు నగర్ డివిజన్లో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాలను స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు కు ఎంత ప్రశంసలు పలికినా తక్కువేన ని వారి సేవలు అమూల్యమైనమనీ. ఒక్కరోజు కూడా సిబ్బంది లేకపోతే నగరం అస్తవ్యస్తం అవుతుందన్నారు. వారిని గౌరవించడమే మన బాధ్యత అని వారి సేవలు అమూల్యమైన మనీ, వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు




**చేవెళ్ల జులై 25(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు చిన్న హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో, గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కమిటీ సభ్యులు కలిసేందుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే భవన్లో ప్రజావాణి ఇంచార్జి, డా.జి.చిన్న రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఉద్యమకారుల అంశంపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందిస్తూ, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు పై స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ కోసం ఎదురు చూస్తూ ఉన్నాము. కనీసం ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి, ఉద్యమకారుల కి ఇచ్చిన హామీల అమలు పై తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులతో చర్చించి స్పష్ట మైన ప్రకటన చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు అవకాశం కల్పించాలని కోరగా ప్రజావాణి ఇంచార్జి సానుకూలంగా స్పందిస్తూ ఇట్టి పత్రాన్ని సెక్రటేరియట్ ప్రిన్సిపల్ సెక్రెటరి పంపారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,గ్రేటర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పట్లోళ్ల సురేందర్ రెడ్డి, తాడూరి గగన్ కుమార్, జానకి రెడ్డి, జగన్ యాదవ్, యాలాల మహేశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సుదర్శన్, శివకుమార్ నేత, రవీందర్, రవి కుమార్, గౌస్, చంద్ర శేఖర్, జగన్, మాణిక్యం తిరుపతయ్య, బాబు రావు, ఆంజనేయులు, ముజఫర్ శభాష్టీన్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల పంటలకు ప్రభుత్వ సబ్సిడీ

### చేవెళ్ల ఆర్టికల్చర్ ఆఫీసర్ కీర్తి కృష్ణ వెల్లడి



**చేవెళ్ల జులై 25(నినాదం):** కూరగాయలు పండించే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని హార్టికల్చర్ ఆఫీసర్ కీర్తి కృష్ణ వెల్లడించారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టమాటో,వంకాయ, పచ్చిమిర్చి, క్యాబేజి, క్యాలీఫ్లవర్ వంటి కూరగాయలు పండించే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. వంట వేయాలనుకునే వారు కనీసం 40 నుండి 50 రోజుల ముందే ధరకాస్తు చేసుకుంటే, సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ సి ఓ ఈ జీడిమెట్ల నుండి నారు ఉచితంగా పొందవచ్చు. రైతులు సి ఓ ఈ జీడిమెట్ల దాక వెళ్లి నారు తెచ్చుకోవలసి ఉంటుందని అందుకయ్యే ట్రాన్స్పోర్టేషన్ ఖర్చులు సొంతంగా భరించ వలసి ఉంటుందన్నారు. రైతులు సామూహికంగా దరఖాస్తు చేసుకున్నట్లయితే ఆ ఖర్చు తగ్గుతుందని అన్నారు.వంకాయ లో అంటు ( గ్రాఫ్ట్) మొక్కలు కూడా రాయితీ పై సి ఓ ఈ జీడిమెట్ల లో లభిస్తాయని, ఎకరానికి 2000 నారు మొక్కలు మల్చింగ్ షీట్ వేసుకొని, ట్రేల్లిస్ పై వేకోవాలి. దీనికై రైతు ఎకరానికి 5000 రూపాయలు డిడి రూపంలో ఏ డి హెచ్ సి ఓ ఇ, జీడిమెట్ల పేరు మీదుగా డిడి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఎత్తుటి బోదేల మీద డ్రిప్ పైపులు పరుచుకుని మల్చింగ్ షీట్ వేసుకొని కూరగాయలు వేసుకుంటే కలుపు తక్కువగా వస్తుందని, నీటి ఉపయోగం సమర్థవంతంగా ఉంటుంది. అందుకుగాను మల్చింగ్ షీట్ పై కూడా ఎకరానికి 6400 రూపాయలు రాయితీ లభిస్తుంది. మల్చింగ్ షీట్ కొన్న జీఎస్టీ బిల్ దరఖాస్తు పత్రాలతో పాటు పొందుపరచాలి. రైతుకు రెండున్నర ఎకరాల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. బీర, కాకర, దొండ, సొర, పొట్లకాయ లాంటి తీగ జాతి కూరగాయలు పెంపకానికై శాశ్వత రాతి ఖడీలు లేదా సిమెంట్ ఖడీల పందిరి పై ఎకరానికి లక్ష రూపాయల రాయితీ వస్తుంది. ఎకరానికి 200 ఖడీలు,15 క్వింటల్స్ జి ఐ వైరు పడుతుందని, ఒక రైతు కి రెండున్నర ఎకరాల వరకు రాయితీ పొందగల అవకాశం ఉందన్నారు. దరఖాస్తు చేయడానికి రైతు పట్టా పాసుబుక్, బ్యాంకు పాసుబుక్, ఆధార్ కార్డుల జీరాక్స్ లు, ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో జత చేసి మీ సంబంధిత ఉద్యాన అధికారికి ఇవ్వాలని సూచించారు.

## బాబాజీ మసాలా కంపెనీపై కార్మికశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల జులై 25( నినాదం):** కార్మిక శాఖ నిబంధనలకు విరుద్ధంగా, కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న బాలాజీ మసాలా కంపెనీ పై కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు చేవెళ్ల నియోజకవర్గం మోయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ రెవెన్యూలో ఉన్నటువంటి బాబాజీ మసాలా కంపెనీలో కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ మొయినాబాద్ మండల పరిధి లోని అమ్డాపూర్ రెవెన్యూ లో నడుస్తున్న బాబాజీ మసాలా కంపెనీ యాజమాన్యం వలస కార్మికుల శ్రమను దోచుకుంటుందని, కార్మిక శాఖ నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ ముందు కనీసం కంపెనీ పేరుతో కూడిన సూచిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదని కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం అమలు కావడం లేదు, తక్కువ వేతనంతో 12:00నుంచి 14:00 గంటలు పనిచేస్తున్నారని. 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టానికి వ్యతిరేకంగా బాబాజీ మసాలా కంపెనీ వలస కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు 1979 మైగ్రేంట్ వర్కర్స్ చట్టం ప్రకారం కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి కార్మిక శాఖ అధికారులు వెంటనే స్పందించి బాబాజీ మసాలా కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్మికులకు కాంట్రాక్టు లేబర్ చట్ట ప్రకారం ఎనిమిది గంటలకు 16500, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం నివాస ప్రాంతంలో పరిశుభ్రత తదితర సమస్యలన్నీ పరిష్కారం చేయాలని రంగారెడ్డి జిల్లా కార్మిక శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు ముంజగల ప్రభుదాస్ తాళ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అంటూ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం):** వర్షాకాలంలో అంటూ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి తరచుగా వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ లాంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాలలో నీరు ఎక్కువ కాలం నిలువ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలను నివారించడానికి తరచుగా ఫాగింగ్ నిర్వహించాలని ఉప కమిషనర్ మల్లారెడ్డి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలుకుల జైహింద్, మున్సిపల్ సిబ్బంది చారి, వెంకటేష్, శ్రీనివాస్, విట్టల్ గౌడ్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్లపై కదం తొక్కుదాం-గళం విప్పుదాం

### డిగ్రీ కళాశాల విద్యార్థులతో బిఆర్ ఎస్వీ నాయకులు



**కొడంగల్, జూలై 25 (నినాదం)**
గోదావరి నది నుండి 200 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకునేందుకు కదం తొక్కాలనీ, తెలంగాణ ప్రాంత వాసులుగా గళం విప్పాలనీ బిఆర్ ఎస్వీ నాయకులు శుక్రవారం కొడంగల్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల తో అన్నారు. నీళ్ళు నిధులు నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో నీటిని అక్రమంగా తరలించుకుపోయేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందనీ,ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరువిప్పడం లేదని ఎద్దేవా చేశారు. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకోవడానికి తెలంగాణ పౌరులు పోరుచేయాలనీ పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్వీ జిల్లా ఇన్చార్జీ కోట్ల మైపాల్, నాయకులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, రవిగౌడ్, మల్లేష్ గౌడ్, తలారి మల్లేష్, రాజశేఖర్, అఖిల, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

### 28న వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సును

## విజయవంతం చేయండి



**జిన్నారం జూలై 25 (నినాదం):** జిల్లా లోని ప్రతి గ్రామం నుండి వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, నేత కానీ, హెచ్ఐవి బాధితులు, కిడ్నీ బాధితులు, జిల్లా సన్నాహక సదస్సు కు తరలి రావాలని పిలుపు నిచ్చారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పటాన్ చెరు నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్, వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఇస్నాపూర్ రామాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంకు వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్లాపూర్ ఆనంద్ ముఖ్యఅతిధులుగా హాజరై, మాట్లాడుతూ... వికలాంగుల కు 6000/రు, వృద్ధులు, వితంతులకు, 4000/రు, ఒంటరి మహిళలకు 4000/రు, కాండరాల క్షినిత బాధితులు కు 15000/రు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. అదేవిదంగా తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ (టి యం డి ఏ) రాష్ట్రా ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి పటాన్ చెరు నియోజకవర్గం ఇంచార్జి, పోటోళ్ల వెంకటేష్ మాదిగ, కో ఇంచార్జి, కొంగరి కృష్ణ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బండా రాజు మాదిగ, మండల్ నాయకులు, గంపలి సామెల్, బండ కృష్ణ మాదిగ, గంపలి ప్రశాంత్, బండ యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని గుడికి రూ.10,116 విరాళం



**మహేశ్వరం, జులై 25 (నినాదం):** తుల్జా భవాని ఆలయానికి సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జర్పుల లక్పతి నాయక్ రూ.10,116 లు విరాళం అందజేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండలం, గనుగుమరల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కనుగుబాయి తండాలో నూతనంగా తుల్జా భవాని (మాత) గుడి నిర్మాణం చేపట్టారు. గుడికి సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జర్పుల లక్పతి నాయక్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆలయం దిన దిన అభివృద్ధి దాతల సహకారంతోనే సాధ్యమన్నారు.
మనసులను మనసులో పెట్టుకొని నమ్మకం ఆత్మవిశ్వాసం ఉంటే అభివృద్ధి పెరుగుదల అమ్మవారి ఆశీర్వాదం తోనే నిత్య కళ్యాణం నిజమైన జీవితం అన్ని రంగాల్లో ముందు ఉంటామని పేర్కొన్నారు.
మనిషి మనసులకు మోసం చేయవచ్చు కానీ అమ్మవారి దీవెనలు ముమ్మటి కి అభివృద్ధిలో ముందు ఉంటారన్నారు.అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించాలన్నారు. ప్రతి నిరుపేద కు అండగా ఉంటే రాబోయే తరాలకు నిరుపేదలు ఎప్పుడు మరిచిపోరన్నారు. తనవంతుగా 10,116 లు వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గుడి కమిటీల సభ్యులు గుడి నిర్మాణం పూర్తయ్యాక ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బిఖ్యా నాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ శారద పాండు నాయక్, మునావత్ రాజు నాయక్, భీమన్ నాయక్, సేవ్య, రాజు,శ్రీను నాయక్, నాయకులు, యువకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.


## యాదగిరిగుట్ట, కీసర గుట్ట పుణ్యక్షేత్రాల వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని పొడిగించాలి

### • ఏనుగు సుదర్శన్ రెడ్డి



**కీసర, జూలై 25, (నినాదం):** తెలంగాణ ఆధ్యాత్మిక కేంద్రం యాదగిరి గుట్ట, హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని ప్రముఖ శైవ క్షేత్రం కీసర రామలింగేశ్వర ఆలయం వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించే విధంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులను ఆమోదించేయాలని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ని పార్లమెంటులో కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి శుక్రవారం ఉదయం డిల్లీలో పార్లమెంటు సమావేశాలలో పాల్గొంటున్న మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ని కలిసి ఆయన ఇచ్చిన వినతిపత్రంలో తెలంగాణ ఆవిర్భావం తర్వాత యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వివిధ పుణ్య క్షేత్రాలకు భక్తుల సంఖ్య పెరుగుతుందని అదే విధంగా గొప్ప చారిత్రక ప్రాశస్త్యం కలిగి ఉన్న కీసర గుట్ట వరకు మెట్రో రైలును విస్తరించడం వల్ల ఆయా ప్రాంతాలకు ప్రయాణించే లక్షలాది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**కీసర, జూలై 25, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీకి చెందిన ఉప్పరి తిరుపతి సాగర్ కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన 60,000 రూపాయల చెక్కు నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాళ్ల అశోక్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యుడు సత్యం సాగర్, సీనియర్ నాయకుడు గూడూరు చక్రపాణి గౌడ్, మామిళ్ళ కృష్ణ యాదవ్, షేక్ గౌస్ పాల్గొనడం జరిగింది.

## నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

### • 2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం జూలై 25 (నినాదం):** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, పాండు, కాశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.